కన్నకూతురు "నాకీ నాన్న వద్దు" అనడంకన్నా తండ్రికి కఠినశిక్ష వుంటుందా?

## రాజేశ్వరి:

**జీవితంలో తప్పటడుగు వేయటమంటే ఏమిటో నాకు బాగా తెలుసు. అదృష్టమేగనుక కలిసి రాకుంటే, అథఃపాతాళానికి పోవలసినదాన్ని.**

ముక్కూ, మొగము చక్కదనానికే మురిసి బాబూరావుతో లేచొచ్చానా అంటే, అతనంత అందగాడేంకాదు. నల్లగా నిగనిగలాడే ముఖానికి గిరజాల జుట్టు, కోరమీసాలు, ఎప్పుడూ ఎర్రగా మెరిసే కళ్ళు తోడుగా కన్పించేవి. ఆ ఎరుపు మెరుపుకి అర్థం నాకు, అతనివెంట వచ్చేశాకగానీ తెలియలేదు.

మా అమ్మా, నాయనా కూలిపని చేసే వాళ్ళు. ఉన్న వూళ్ళో చదువుకి ఫీజులు కట్టక్కర లేనందున స్కూలుఫైనలుదాకా చదువు వెలగబెట్టాను. అంత మాత్రానికే ఏ బియ్యేనో చదివేసినంత గర్వం మా నాయనకి. ఊరినుంచి సిటీకి యెవరయినా వెళుతున్నారంటే, డబ్బిచ్చి పౌడరో, స్నోనో, ఏ గాజులో, రిబ్బన్లో తెప్పించే వాడు నాకోసం. నాలాంటి అందరు అమ్మా యిలకిలాగా (మా వూళ్ళో) నాకూ ఏ పదిహేనేళ్ళకో పెళ్ళవకపోవటాని క్కారణం మా నాయనే. మా వూరిలో నాకు తగిన వరుడే దొరకలేదు ఆయనకి.

అమ్మకీ, నాన్నకీ రోజూ భోజనం తీసుకుని వెళ్ళేదాన్ని. ఒక రోజలాగే వెళుతూ, వూరిచివర్న తారురోడ్డు కివతల నిలుచున్నాను. అటుగా వస్తున్న లారీని వెళ్ళనిమ్మని. లారీ కాస్తా నా ముందరే వచ్చి ఆగింది. డ్రైవర్ సీటులోవున్న మనిషి ఇటు తిరిగి, అదేపనిగా నావంక చూస్తున్నాడు. అంతకుపూర్వం అలాంటి చూపులు నేనెప్పుడూ ఎదుర్కోలేదు. సిగ్గుతో నెత్తిమీదున్న బుట్ట దింపేసి, తల వంచుకుని నిలుచుండిపోయాను. అదే మొదలు నా పరిచయం బాబూరావుతో.

రెండోరోజు భోజనం తెచ్చేటప్పుడు లారీ కన్పించలేదు. తిరిగి వెనక్కి ఖాళీ బుట్టని పట్టుక వస్తూ, ఎండలో కాస్త అలసట అనిపించి ఓ చింతచెట్టు నీడలో కూచున్నాను. నాకు తెలియకుండానే ఆకు పచ్చ లారీ కోసం, రోడ్డుకేసి చూస్తు న్నాను.

రానే వచ్చింది లారీ. ఒక రెండు క్షణాలు నా ముందు ఆగింది.

అతను లారీలోంచే నన్ను దగ్గరికి రమ్మని సైగ చేశాడు. నాకేమిటో బెదురుగా అన్పించింది. అతను మళ్ళీ పిలిచాడు చిరునవ్వుతో.

నాలుగడుగులేసి లారీ డోర్ దగ్గరికెళ్ళాను. అతను కాస్త ముందుకు వంగి, "మల్లెపూవులా అందంగా ఉన్నావని పిలిస్తే బెదిరిపోతావేం. నేనేం పెద్దపులినా! నిన్ను మింగేస్తానా! ఇదుగో పూలందుకో. తలలో పెట్టుకుని నన్ను తల్చుకుంటూ వుండు" అని ఓ పువ్వులపొట్లం అందించి లారీ స్టార్ట్ చేశాడు.



నేను వూర్లో కిళ్ళీకొట్టులో అణాబాడుగకి చదివేపుస్తకాల్లో, రాజకుమార్తెకి తన ప్రేమని తెలుపుతూ ఓ రోజు అందించిన రాజకుమారుడిలా కన్పించాడతను నా కళ్ళకి.

మూడోరోజొక పుస్తకాన్నిచ్చి వెళ్ళాడు చదువుకొమ్మని. పేరు "ముద్దుకు మూడొందలు." తర్వాత కొన్నాళ్ళు కన్పించ లేదతను.

మళ్ళీ ఒక రోజు కనిపించగానే, ఇచ్చిన పుస్తకం తిరిగిచ్చేస్తూ "ఇన్నాళ్ళు రాలేదేం?" అనడిగాను.

"రోజూ ఒకే వూరికెలా వస్తాను. లారీ లోడ్ ఎటు వెళ్ళాలిసుంటే అటు పోవాలి కదా" అని పెద్దగా నవ్వేడు.

పూవులు, పుస్తకాల నించీ మా స్నేహం ముందుకు పోవటానికి, మూడు నెలలు పట్టింది. హఠాత్తుగా ఒక రోజతనడిగాడు. "నాతో వచ్చేస్తావా? సిటీకి పోయి పెళ్ళిచేసుకుందాం?" అని.

నాకేం చెప్పాలో వెంటనే తెలీలేదు. "మా నాయన్నడుగు" అన్నాను సిగ్గుపడుతూ. "అయ్యో పిచ్చిపిల్లా! నాలా వూళ్ళు తిరిగి వుద్యోగం చేసేవాణ్ణి ఈ పల్లెటూరివాళ్ళు వొప్పుతారనుకున్నావా? అదంతా అయే పనికాదు. రేపు తీసికెళ్ళిపోతాను. సాయంత్రం 6 గంటలకి రెడీగా వుండు" అన్నాడు బాబూరావు.

ఆ వేళంతా ఆలోచించాను. అతనన్న మాట నిజమే. అసలు లారీ డ్రైవర్లంటేనే జులాయి వెధవలనే అభిప్రాయం వుంది మా నాయనకి. అడిగి ఒప్పించటం అయే పనేనా? పిరికితనంగా ఛాన్సు వదులుకుంటే, మా నాన్న యెన్నాళ్ళు వెతికినా తనలా కూలిపని చేసేవాణ్ణో, మహా అంటే ఏ పాలికాపుగా చేసుకుంటున్నవాణ్ణో మాత్రమే తేగలడు. ఎన్నాళ్ళయినా ఈ పల్లెకొంపలో మగ్గుతూ వుండాలిసిందే. బాబూరావుని పెళ్ళిచేసుకుంటే హాయిగా సిటీలో కాపురం పెట్టెయ్యొచ్చు హాయిగా బాబూరావుతో సినిమాలు, షికార్లూ వెళుతూ

జోఁగా గడపవచ్చు." ఇలా సాగేయి నా ఆలోచనలు.

వయసులో వున్నవారి ఆలోచనల్లకి మనసేగానీ. మెదడుతో పనిలేదు. ఇష్టమయినదాన్నే మంచిగా, గొప్పగా చూపించేస్తుంది మనసు. ఆవేళ రాత్రి నిద్రలో నా కలలనిండా బాబూరావే. మరునటి రోజు ధైర్యంగా బాబూరావుతో బయలుదేరాను. నాకా సమయంలో "నా తల్లి నోట సరస్వతి వుంది" అని గర్వపడే నాయనగానీ. ఒక్కోపూట తను తినకపోయినా, నాకు మాత్రం అన్నం, పప్పు కలిపి అందించే మా అమ్మగానీ గుర్తు రాలేదు.

* * *

సిటీ చేరేసరికి రాత్రి తొమ్మిది గంటలు అయింది.

లారీని షెడ్‌లో వదిలి, ఆటో రిక్షాలో ఎక్కి బయలుదేరాం.

దార్లో అడిగాను, "మనం పెళ్ళెప్పుడు చేసుకుందాం?" అని.

ఆశ్చర్యంగా చూశాడు బాబూరావు. "మధ్యలో అదెందుకు? మనిదరికీ ఇషమయింది! కలిసివుంటాం. అంతే"

మొదటిసారిగా నా కతనిమీద కోపం వచ్చింది.

"ఛీ! అదేమిటి. నేనేం బజారుదాన్ననుకున్నావా? నువ్వంటే ఇష్టమయేవచ్చాను. వచ్చింది మాత్రం మర్యాదగా పెళ్ళి చేసుకుని కాపురం చేయాలనే"

"ఓహో. అప్పుడే కోపాలెందుకు? ఈ రాత్రి ఓపిక పట్టు. తెల్లారే ఏదో ఓ గుడికెళ్ళి పెళ్ళి చేసుకుందాం సరేనా." అని బుజ్జగించాడు.


పల్లెలో పెంకుటిళ్ళు, పూరిగుడిసెలే తెలిసిన నేను ఆటోలోంచి కనిపిస్తున్న ఆకాశాన్నంటే కట్టడాలనీ, మా వూళ్ళో పొలాలంత పెద పెద్ద పూలతోటల్నీ వింతగా చూస్తుండిపోయాను. నా సంతోషాన్ని గమనించిన అతను, "ఓ మూడు రోజులు నీకు సిటీ అంతా తిప్పి చూపుతాలే. చూడాల్సినవి చాలా వున్నాయి" అన్నాడు.

క్రమంగా పెద్దరోడ్లు, రంగులయిళ్లు దాటిన కొద్దిసేపటికి, ఓ చిన్న సందు ముందర, ఆటో ఆగింది. మనుషులేతప్ప ఎద్దులబండికూడా వెళ్ళలేనంత చిన్న సందు అది. ఇళ్ళగోడల వెంబడి పెంట కుప్పలతో అసహ్యంగా వుంది. పూళ్ళో మా ఇళ్లు, ఇరుగు పొరుగు అన్నీ గుడిసెలే అయినా, ఒకదానికొకటి దూరంగా, శుభ్రంగా ఉంటాయి.

# నాకే నేను లక్ష్య



'వింధ్యావాసిని'



అయిదో గడపలోంచి లోపలికి వెళ్ళాం. నాలుగు లోగిళ్ళ తలుపులు కనిపించాయి. సందు లోంచి పడుతున్న వెన్నెల వెలుగులో. నాలిగింటికి మధ్య కొంత బయలు. ఒక కుళాయి వుంది. ఆ చీకటి. ఆ స్థలమూ అలవాటు అయి వుండటం వల్లనేమో ఏమీ కష్టం లేకుండానే బాబూరావు ఓ తలుపు తాళంతీసి లోపల లయిటు వేశాడు. ఒకే గది. ఓ పక్కన పెట్టె. చాప దిండు. దుప్పటి- మరోవక్క స్టవ్వూ నాలుగ్గిన్నెలు. ప్లేటు. గ్లాసు. నీళ్ళ కుండ వున్నాయి.

ఇదీ నా ఆస్తి అన్నట్లుగా చూశాడతను నా వైపు

తర్వాత మూడు రోజులు అతను పనికి వెళ్ళలేదు. ఉదయమే వెళ్ళి గుళ్ళో పెళ్ళి చేసుకుని దండలు మార్చుకున్నాం. అతను నాకో చీర. జత చెప్పులు కొని పెట్టాడు. ఆ ఇరుకు గదిలో పాతచాప మాసిన దుప్పటితోనే స్వర్గంలో ఉన్నంత ఆనందంగా గడిపామిద్దరమూ.

నాలుగోరోజు కాకీ డ్రెస్ వేసుకుని తయారయినాడు."ఇవాళ డ్యూటీకి పోతా" నన్నాడు. "ఎన్నింటి కొస్తావ్" అన్నాను.

"రేపు రాత్రిగ్గానీ రాను."

"అయితే రాత్రికి ఒక్కదాన్నే వుండాలా?"

"ఏం చేద్దాం మరి. వూళ్ళు వెళ్ళే పని గదా. ఎలాగో నువ్వే అలవాటుపడాలి."

"పోనీ వేరే పని ఏదయినా చూసుకో రాదూ?"

ఫక్కుమని నవ్వేడతను.

"మీ వూళ్ళో పెద్ద చింతచెట్టుకు వేలాడే చింతకాయలు కాదు ఉద్యోగాలంటే" అంటూనే బూట్లు తొడుక్కున్నాడు

"వెళ్ళొస్తా" నంటూ, నా ముఖంలోకి చూస్తూ. "అప్పుడే బిక్క మొగం పెట్టావేం. చూద్దాంలే వేరే పనేదయినా దొరుకుతుందేమో" అనేసివెళ్ళిపోయాడు.

ఆ వేళే ఆ లోగిట్లోవున్న మిగతా కుటుంబీకు లెవరో తెలిసింది.

ఒక యింట్లో పోలీసు కానిస్టేబిల్ రామయ్య. ఆయన భార్య చంద్రమ్మ వుంటారు. వారిద్దరికీ వయసు నలభయి పైనే వుంటుంది. పిల్లలు లేరు.

మరొకదాంట్లో ఏదో ఆఫీసులో జవానుగా పనిచేసే మాదన్న. అతని భార్య. నలుగురు పిల్లలున్నారు. నాలుగోయింట్లో మనిషెవరో నేను చూడలేదు. చాలా మటుకు గదికి తాళమే సే వుంటుంది. అందులోవుండే శామ్యూల్ అనే అతను యెప్పుడూ ఓ కెమేరా భుజానికి తగిలించుకుని తిరుగుతుంటాడని రామయ్య భార్య చంద్రమ్మ చెప్పింది ఆవిడని 'పిన్నీ' అనటం అలవాటు చేసుకొన్నాను.

ఊరికి పోతున్న మొగుణ్ణి నా అవసరానికి డబ్బు అడగాలని తట్టనందుకు నాకారోజు పస్తేగతి అయింది. సాయంత్రం తల దువ్వుకుంటూ వసారాలో కూచుని వుంటే అడిగింది చంద్రమ్మ. "ఏమ్మా ఏంకూర చేసుకున్నా" వని.

జవాబు తోచలేదు.

"అతనేం డబ్బిచ్చి పోలేదా?" మళ్ళీ ఆవిడే అడిగింది.

లేదని తల అడ్డంగా తిప్పాను.

"పోనీ బియ్యమయినా వున్నాయా?"

"ఊఁ"

"అన్నం వండుకో. నేను పులుసో, పచ్చడో ఇస్తాను" అన్నది.

సంతోషంగా తల వూగించాను.

నాచేతిలో దువ్వెన అందుకుని. "నే దువ్వుతా రా" అంది. వెళ్ళి కూర్చున్నాను ఆవిడ ముందర. "చూడమ్మాయ్ అతన్దివూళ్ళో తిరిగే ఉద్యోగంకాదుకదా? అవసరానికి డబ్బులేక ఇబ్బందిపడతావ్. పూర్నించి వచ్చిన వెంటనే, దగ్గర పైస లున్నప్పుడే అడిగి దాచుకుంటూండు" అని సలహా ఇచ్చింది.

అతను చెప్పిన టయిముకి రాలేదు. బితుకు బితుకుమంటూ రాత్రి గడిపాను. తెల్లారి 7 గంటలకి కూరగాయలు, ఓ కోడి

పుంజు పట్టుకుని ఇంటికొచ్చాడు బాబూ రావు. స్నానంచేసి తనే కోడి కోసిచ్చాడు. నాకన్నా తనకే బాగా తెలుసు మాంసం వండటం. బాగా సలహాలు చెప్పాడు. "మీ ఇంట్లో ఎప్పుడయినా తిన్నారా కోడి మాంసం" అని ఎకసెక్కెం చేశాడు.

"పోతూ నా కేమీఇయ్యకుండానే వూరికి పోయావు. ఓ రోజంతా అన్నం తిన్లేదు. పక్కింటి పిన్ని పులుసు ఇవ్వకపోతే నువ్వొచ్చేసరికి నీరసంతో పడిపోయే దాన్ని."

"ఉహూం! నువ్వెళ్ళి ఆమెని అడిగావా?"

"లేదు. నేనెలా అడుగుతాను. ఆవిడే విచారించి జాలిపడి ఇచ్చింది."

"అలాంటప్పుడెలాగో సర్దుకోవాలిగానీ, ఎవర్నయినా అడగటం బావుండదు. భార్యకు తిండికి లోటు చేస్తున్నాడని. నన్ను లోకువ చేయరూ?"

'ఎలాఉన్నావు? ఏం తిన్నావు'అని అడగటం పోయి, ఇలా అంటాడే అని చిరాకేసింది. మాట్లాడకుండా వుండిపోయాను.

* * *

నేను మా వూరొదిలి వచ్చేసి మూడు నెలలయింది. బాబూరావుది ఉన్న రోజున ఉగాది. లేనినాడుఅమావాస్య అనే తరహా. మొదట మొదట్లో వున్నమోజు, నేనే మనుకుంటానో అన్న బెరుకు తగ్గినాయి. అప్పు డప్పుడు బాగా తాగి, అర్ధరాత్రికి యిల్లు చేరుతున్నాడు.

మా నాయనా తాగేవాడే. అందుకని ఆ విషయంలో ఎలా ప్రవర్తించాలో నాకు తెలుసు. వచ్చిన మనిషిని పల్లెత్తి ఒక్క మాటయినా అడక్కుండా, పడక చేర విచ్చి నేనోమూల ముడుచుకుని పడుకుని నిద్రపోయేదాన్ని. తెల్లవారితే మామూలుగా అయిపోతాడని తెలుసు. అలాంటప్పుడు ఒకోసారి నాకన్నా ముందేలేచి కాఫీ తాగేసి, స్నానంచేసి నన్ను లేపేసే వాడు. ఆవేళ తప్పకుండా షికారో, సినిమాకో వెళ్ళాలిసిందే. అతను లేనప్పుడు పడిన ఒంటరి తనమూ, ఒకోపూట పస్తున్న బాధ అన్నీ ఆ ఒక్క రోజులో మరిచిపోయేదాన్ని.

ఒకసారి అతను పూర్ణించి రావలసిన రోజు దాటి రెండు రోజులయినా రాలేదు. ఏంచేయాలో నా కర్థం అవలేదు. లోపల్లో పల భయంగా వుంది. అతనికేమయినా అయితే నాకెలా తెలుస్తుంది? ఎవరు చెపుతారు? నేనేం చేయాలి?- ఇలా ఆలోచిస్తూ గది ముందు వసారాలో మోకాళ్ళలో తల దూర్చుకుని కూచున్నాను.

చంద్రమ్మ పిన్ని ఎటో బజారు వెళుతూ తాళాలిచ్చిపోయింది. సాయంత్రం ఏడు గంటల సమయం. రామయ్య బూట్ల శబ్దం విని తలెత్తి చూశాను.

"బాబాయ్ పిన్ని తాళాలివ్వమంది" అని అందించాను.

"ఏమిటి రాజమ్మా. దిగాలుగా కూచున్నావ్ బాబూరావు రాలేదా?" అడిగాడు.

మొన్నటి రోజునే వస్తానన్న మనిషి ఇవాళ్టిదాకా రాలేదు. నా కెందుకో భయంగా వుంది బాబాయ్" అన్నాను తలవంచుకుని.

"ఏదయినా పని తగిలి కాస్త ఆలస్యం అయివుంటుంది. నువ్వేం దిగులుపడద్దు. రేపు నేను విచారిస్తాలే."

"రేయ్. పోలీసోడా! ఏంట్రా నేను లేనిదిచూసి నా పెళ్ళాంతో కబుర్లేసుకున్నావ్. నేనంటే తమాషా అనుకున్నావా?"

"తాగినోడికి నీకు తలేం పన్జేస్తుంది? తండ్రిలాంటి వాడికి రంకు కడతావురా! నువ్వూళ్ళుపట్టి తిరుగుతోంటే ఇక్కడ రాజమ్మ ఎంత దిగులుపడుతోందో ఆలోచించావా పోరాపో లోపలకి"అన్నాడాయన మందలింపుగా.

అంతటితో అతనూరికే లోపలికొచ్చి వుంటే ఏ గొడవా వుండేదికాదు. "నువ్వెవర్రా నాకు బుద్ధులు చెప్పటానికి?" అంటూ నోటికొచ్చిన విధంగా బూతులు

# నమ్మజాలగలరా?



## అరవై అడుగుల ఎత్తుగా వున్న తీగమీద పెళ్ళి

1960లో జర్మనీలోని బవేరియా ప్రాంతంలో సర్కస్ కంపెనీల్లో పనిచేసే ఇద్దరు యువతీ యువకులు



వింత వివాహానికి నిర్ణయించుకున్నారు. ఇద్దరూ ఎత్తుగా వుండే పెద్ద తీగమీద ప్రతిరోజూ ఫీట్స్ చేసే ఉద్యోగస్తులే! అందుకని పెళ్ళి అరవై అడుగులు ఎత్తుగా వుండే తీగమీద నిలబడి చేసుకోవాలనుకున్నారు. వీళ్ళ వింత వివాహం చేయించటానికి చివరికి ఫైర్ సర్వీసువాళ్ళు తమ దగ్గరుండే అరవై అడుగుల నిచ్చెన యిస్తే పురోహితులవారు పైకెక్కి వెళ్ళి ఆ తీగమీద నిలబడ్డ యువతీ యువకుల పెళ్ళి జరిపించి చక్కా దిగి వచ్చాడట. తరువాత ఎవరో అడిగితే "నాకు అంత పైకెళ్ళటానికి భయం ఏమీ వేయలేదు. అయినా అలాంటి వాటిని తమాషాగా స్పోర్టివ్‌గా తీసుకోవాలి!" అన్నాడట.

— బీబీజాన్



## మల్లెపందిరి

### పరీక్షా కేంద్రాలు

పూర్వపు రోజుల్లో కొన్ని విశ్వవిద్యాలయ స్థానాలు మహా విద్వాంసులకు




పరీక్ష కేంద్రాలుగా వుండేవి. మహారాజులు ఈ పండిత సభల నేర్పరిచి పరీక్షలు జరిపించేవారు. అలాటి రెండు కేంద్రాలను 'కావ్య మీమాంస' రచించిన రాజశేఖరుడు చెప్పాడు.

పాటలీపుత్రంలో శాస్త్రకార పరీక్ష జరిగేదిట.

అత్రోప వర్ష వర్షావిహ పాణిని
పింగలావిహవ్యాడిః
వరరుచి పతంజలీ ఇహ పరీక్షితాః
ఖ్యాతిముపజగ్ముః

ఇక్కడే (ఈ పాటలీపుత్రంలోనే) ఉపవర్షుడూ వర్షుడూ, పాణిని పింగళులూ, వ్యాడీ, వరరుచి పతంజలులూ పరీక్షింపబడి ఖ్యాతి పొందారు.

ఉజ్జయినిలో కావ్యకార పరీక్ష.

ఇహ కాళిదాస మేంఠా వత్రా మర రూప సూరభారవయః
హరిచంద్ర చంద్రగుప్తౌ పరీక్షితా విహ విశాలాయామ్

ఇక్కడ కాళిదాసూ, భర్తృమేంఠుడూ, అమరసింహ, రూప, సూర, భారవులూ, హరిచంద్ర చంద్రగుప్తులూ ఈ విశాలమైన ఉజ్జయినిలో పరీక్షింపబడ్డారు.

—సౌభరి

తిడుతూ ఆయన మీదిమీదికివెళ్ళి కొట్టబోయాడు.

"రేయ్ నన్నే కొట్టేంత ధైర్యమొచ్చిందిరా. ఉండు.ఇలాకాదు పొద్దున్నే తీసికెళ్ళి బొక్కలో తోసేస్తాను రెండురోజులు. అప్పుడుగాని బుద్ధిరాదు."

ఆ మాటలతో మరింత రెచ్చిపోయాడు బాబూరావు.

అలాగే ఈ గొడవ ఎంత దూరం వెళ్ళేదోగానీ, అప్పటికే జయమ్మ, ఆమె మొగుడు, పిల్లలు వరసగా నిలుచుని తమాషా చూస్తున్నారు.

సరిగ్గా అప్పుడే మూడోగదిలోవుండే క్రిస్టియన్ అతను శామ్యూల్ రావటం జరిగింది. వచ్చినవెంటనే "ఏమిటి బాబాయి, అతన్తోబాటు నువ్వూ గొడవలో చేరావా?" అంటూ యిద్దర్నీ విడదీసి, బాబూరావుని గదిలోకి లాక్కు వచ్చాడు.

అప్పటికే అలసి వున్నందుకో, చదువుకున్న వాడని శామ్యూల్ మీద వున్న కాస్త గౌరవం వల్లనో అప్పటికి శాంతించాడు అతను. ఆ మాటకొస్తే ఒడ్డూ, పొడుగూ, బలం దేనిలోనూ అతనికి సాటిరాడు బాబూరావు. అదే మొదలు నేను నేరుగా యెదురుపడి చూడటం అతన్ని. అతనేం చేస్తుంటాడో యెవరికీ తెలీదుగానీ. ఒకోప్పుడు దగ్గర బాగా డబ్బున్నట్లు జోరుగా, ఉషారుగా తిరుగుతుంటాడు. ఇంకోప్పుడు ఉపవాసాలు చేస్తున్నట్లు నీరసంగా కనిపిస్తాడు. ఇంటద్దె కట్టడంకూడా ఆలస్యంచేసి, ఇల్లు గలాయనతో తిట్లు తింటాడు.

మామూలుగా తెల్లారేదాకా ఒళ్ళెరగకుండా నిద్రపోయేవాడు. నా ఖర్మ ఏమో ఆ రోజు అర్ధరాత్రి లేచి కూచుని 'అన్నం పెట్టు' అన్నాడు బాబూరావు, అతను రావలసిన రోజురాలేదని దిగులుతోను, వచ్చిన తర్వాత అయిన గొడవవల్లా నేను వంటే చేయలేదు.

ఆ కారణంగా మళ్ళీ గొడవ "ఆం.... ఎవడెవడితో కులుకుతూ కూచున్నావే.... మొగుడికి తిండి చేసిపెట్టే తీరిక లేకపోయిందా" అంటూ అందిన చోటల్లా, ఒళ్ళెరక్కుండా తన్నేసి బయటికి వెళ్ళిపోయాడు.

ఆవేళ నిజంగా, అమ్మానాయన్నని వదిలి వచ్చి పొరపాటు చేశానా అనిపించింది. నాకే కష్టం వచ్చినా, అతను నన్ను తన్ని తగిలేసినా నేనేం చేయగలను? చెప్పుకుందుకు నాకెవరున్నారు? అనుకుని కుళ్ళి కుళ్ళి ఏడ్చాను. పెళ్ళయిన ఏ ఆడదయినా ఏ కష్టం వచ్చినా, మొగుడితో తగాదా వచ్చినా, తప్పకుండా ముందు తలచుకునేది అమ్మా, నాయన్ననే.

* * *

ఆఖరికి కూపస్థమండూకంలా అయిన నా జీవితానికి, తిట్లూ దెబ్బలూ గొడవలూ ఎక్కువయి సరదాలు,సరసాలు తగ్గిపోయినయి. బాబూరావు నోటి దురుసు భయంవల్ల ఇరుగు పొరుగు వారెవరు నాకు సపోర్ట్ రావటానికి సాహసించేవారు కాదు.

పాప అన్నపూర్ణ పుట్టుకతో కూడా అతన్లో ఏమీ మార్పురాలేదు. నా బాధలు, దుఃఖంలో నా బిడ్డ నాకు తోడయింది.

అనుభవిస్తున్న సుఖానికి, నా కొక సవతి తోడయింది. అతనొక రోజు ఒకామెని వెంట బెట్టుకొచ్చాడు. మావూరి బయల్నాటకాల్లో ఆడవేషం కోసం అలంకరించుకునే మగవారిలా వుంది ఆమె తీరు. పేరు సావిత్రి అట. "మా చుట్టాలమ్మాయి. సినిమాల్లో వేషంకోసం వచ్చింది కొన్నాళ్ళు మనతోనే వుంటుంది" అని చెప్పాడు మొదట. కానీ నిజం అది కాదని వాళ్ళ వాలకమే చెబుతోంది.

'ఆమెవరమ్మా' అని పాప అడిగితే, ఏం చెప్పాలో తోచలేదు. దాదాపు బాబూరావంత వయసు, నైజు ఉన్న మనిషి "అక్కా, అని పిలువ్ పాపా" అన్నది వయ్యారంగా. అప్పుడప్పుడు చంద్రమ్మ వెంటో, జయమ్మతోనో సినిమాలకి పొమ్మనేవాడు అతను నన్నూ, పూర్ణనీ. డబ్బిచ్చి. తరవాత గదిలో ఏం జరిగేదీ తెలుసు నాకు. అయినా అతని యెదురుగా నిలిచి అడిగే ధైర్యం ఏనాడో చచ్చిపోయింది నాలో.

రానురాను సరసం ముదిరి మా ముందే దాన్తో భాగోతం నడిపేవాడు. అలాగే యింకొన్నాళ్ళుంటే నేనేమయేదాన్నో

గానీ. ఏకులావచ్చి మేకయిన సావిత్రికి మా యిరుకుగది నచ్చకుండా అయింది. మరోచోట తనకి వేరేయిల్లు చూడమని పోరుపెట్టి సాధించుకుంది. అదేమిటో గానీ నా ముందు పెద్ద పులిలా విజృంభించే అతను దాని ముందు పిల్లిలా అయిపోయేవాడు.

అతను సావిత్రితో మరో కాపురం పెట్టేక మా దగ్గరికిరావటం తగ్గిపోయింది. ఏ పది రోజులకో, రెండు వారాలకో వచ్చి కనిపించి. పెత్తనం చలాయించి ఓ పదో పదిహేనో నా ముఖాన కొట్టి వెళ్ళేవాడు. నా వరకు నాకు కడుపు మాడ్చుకోవటం అలవాటే అయినా బిడ్డకి సరియైన తిండి పెట్టటం సాధ్యం అయేది కాదు. అలాంటి పరిస్థితిలో నయినా. బిడ్డ ఎక్కువ రోగాలకి లోనుకాకుండాఉండటం నాఅదృష్టమే నేమో.

నాతో ఎప్పుడూ ఒకమాటయినా ఆడని శామ్యూల్ ఒకరోజు మా ఇంటికివచ్చాడు. వచ్చినవాడు ఉపోద్ఘాతాలు లేకుండా: "నాకో సహాయం చేస్తావా రాజమ్మా" అనడిగాడు.

"నేనా" అన్నాను ఆశ్చర్యపోతూ.

"నువ్వూ. పాపతో కలిసి నే చెప్పిన చోటుకి వచ్చి కొన్ని ఫొటోలు తీయించుకోవాలి. అవి అచ్చులో వచ్చినప్పుడు కొంత ప్రతిఫలం ఇస్తారు. దాంట్లో నీకు భాగం ఇస్తాను."

ఆలోచిస్తూ ఉండిపోయాను. ఏదయినా చిన్న పనిచేసి కొంత డబ్బు సంపాదించాలని నాకూ వుంది. కానీ ఏం చేయాలన్నదే తోచకుండా వున్నది.

ఇన్నాళ్ళుగా చూస్తున్నదాన్నిబట్టి శామ్యూల్ మంచితనంమీద నాకు నమ్మకం వుంది. పైగా పాపతోకలిసి అంటున్నాడు. తప్పేముంది? అనిపించింది.

"ఇందులో ఏం తప్పులేదు. ఫొటో పడేది ఇంగ్లీషు పత్రికలో. నీ మొగుడో, ఇరుగు పొరుగులో చూసే అవకాశంలేదు. అందుకని బాబూరావేమంటాడో నని భయంకూడా అక్కర్లేదు."

నాలో ఏదో తెగింపువచ్చింది. ఏమయితే అయిందని 'సరే' అన్నాను. మళ్ళీ అంతలో నాకో అనుమానం వచ్చింది. నేను. నా కూతురికన్నా చక్కగా. ఆరోగ్యంగా కన్పించే వారింకెవరూ ఇతనికి దొరకలేదా? - అని. మళ్ళీ అంతలో అవన్నీ నాకెందుకు. అతనేదో డబ్బు వస్తుంది. సాయం చెయ్యమంటున్నాడు. సరే నన్నాను. ఏమవుతుందో చూద్దాం — అనుకున్నాను.

ఫొటో దిగేందుకు కట్టుకోదగిన చీర కూడా లేదు నాకు. ఆ విషయం నేనుగా చెప్పుకోనక్కర లేకుండా అతనే ఏలాండ్రీలోనో ఓ తెల్ల నేతచీర ఆకుపచ్చ అంచుది తెచ్చి ఇచ్చాడు. బిడ్డకున్న మూడు గౌన్లలో బాగున్నది చూసి ఉతికి దానికి వేశాను.

మాసందు, ఇంకో రెండు సందుల అవతల పెద్దవీధిలో మమ్మల్ని కలుసుకుని మంచి పూలతోటవున్న పార్క్‌కి తీసికెళ్ళాడు. పెద్ద గుబురుగా ఎరుపు తెలుపు కాగితం పూలున్న పొదల ముందర ఒకటి, హైకోర్టు బిల్డింగ్ ముందు ఒకటి, పార్క్‌లో పెద్ద ఏనుగు బొమ్మ పక్కన ఇంకోటి తీశాడు ఫొటోలు.

తర్వాత నెల రోజులకి పయినే అయుంటుంది. దాదాపుగా ఫొటోలవిషయమే మరిచాను నేను. ఒక రోజు మా గదికి వచ్చి. నా చేతిలో వంద రూపాయ లుంచేడు శామ్యూల్.





ఆవుమార్కు బ్రాహ్మీ ఆమ్లా తలనూనె—
ఆమెకు మరింత ఒత్తైన జుట్టు
అందరి మనసుల నాకట్టుకునే అందమైన,
నిడుపాటి తలకట్టు.

ఆవుమార్కు నల్ల పళ్లపొడితో
ఆమె తళుక్కుమనే పలువరుసలో
మరింత తెల్లదనపు ఆకర్షణలో.




సేవాశ్రమ్ వారి ఆవుమార్కు బ్రాహ్మీ ఆమ్లా తలనూనె
మరియు నల్ల పళ్లపొడి.

మీ అందమైన రూపానికి—
సహజత్వానికే సాధకం.

ఆయుర్వేద సేవాశ్రమ్ లిమిటెడ్
ఉదయపూర్, వారణాసి, హైదరాబాద్.

"ఏమిటిది?" అడిగాను.

"ఇదుగో చూడు" అని ఓ ఇంగ్లీషు పత్రికని తీసి చూపాడు.

అందులో నాకు తెలిసిన ఇంగ్లీషుభాషా జ్ఞానంతో 'మదర్ అండ్ ఛైల్డ్' అనే హెడ్డింగ్ చదవ గలిగాను. దాని కిందుగా ఓ పది దాకా తల్లీ బిడ్డల ఫొటోలున్నాయి రకరకాలుగా. పెవరుస కొంచెం పెద్దగా వున్న మూడింటిలో మాది ఒకటి.

"ఫొటోలో రెండో బహుమతిగా రు 300 వచ్చింది" అన్నాడతను.

మా ఫొటో వంకనే చూస్తూ వుండిపోయాను నేను. అతని మాటలు కూడా శ్రద్ధగా విన్పించుకోలేదు. నేనూ, పూర్ణ ఇద్దరం పచ్చని గడ్డిలో నిలుచుని ఉన్నాం. పాప ఎత్తుకొమ్మంటున్నట్లుగా చేతులు చాచి నా వయిపు చూస్తోంది. నేను కొద్దిగా వంగి ఎత్తుకోబోతున్నట్లుగా, పాప ముఖంలోకి చూస్తున్నాను. చుట్టూ మిగతా ఫొటోల్లో మాకన్నా అందంగా, ముద్దుగా ఎందరో వున్నారు.





డా॥ పి. వి. కె. రావ్, B. A.,
వైద్యవిద్వాన్, వైద్యాచార్య, సెక్స్ స్పెషలిస్ట్



వివాహము వాయిదా వేయనవసరంలేదు. హస్త ప్రయోగం, నరముల బలహీనత, శీఘ్రస్కలనములకు ఆయుర్వేద చికిత్స పోస్టు ద్వారా చికిత్స కలదు.

రావూస్ క్లినిక్,
టి. బి. రోడ్, తెనాలి. ఫోన్ : 700. 1010


"ఇందులో ఏంచూసి ప్రయిజిచ్చారో" అన్నాను మెల్లిగా నాలో నేను అనుకుంటున్నట్లుగా.

"ఇద్దరి మధ్యా చూడగానే కంటికి కట్టినట్లు సహజంగా తెలుస్తున్న ప్రేమకి — ఈ బహుమతి" అనేసి వెళ్ళిపోయాడు శామ్యూల్. ఆవేళ అతన్తో వెళ్ళొచ్చినప్పట్నించీ, అతని దగ్గర కొంచెం చేరికయింది పాప.

ఆ పత్రిక ఎలా దొరికిందో ఏమో. ఒకనాడు అది పట్టుకొని చిందులుతొక్కుతూ వచ్చాడు బాబూరావు. "ఏమిటే యిది. నేనేం చచ్చాననుకున్నావా? బజారు ముండలా, ఆ కిరస్తానీ వాడితో ఫొటోలు తీయించుకుని యిలా వీధిన పడతావా?" అని మీదిమీదికి వస్తున్న అతన్ని పాప భయంగాచూస్తూ ఏడుస్తోంది. కానీ నాకు మాత్రం ఎందుకో భయమేయలేదు. ఏ రోజు శామ్యూల్‌తో ఫొటోలు తీయించుకుందుకు రెడీ అయానో అప్పుడే నాలో ఏదో తెగింపు వచ్చేసింది.

"నేనెలా చస్తే నీకేం పట్టింది? కట్టుకున్నదానికి, కన్న బిడ్డకీ ఒక మంచి మాటనీ, కడుపుకి తిండినీ అందించని వాడివి. నీకేం హక్కుంది మామీద" అన్నాను నిదానంగా.

అతను మొదట ఆశ్చర్యపోయి, మళ్ళీ "అంతవరకూ వచ్చావా. వుండిరోజు నీ ప్రాణాలు తీసేస్తాను" అని నా గొంతు పట్టి నొక్కెయ్యబోయాడు.

గబుక్కున లోపలికొచ్చిన శామ్యూల్ బలంగా పట్టిలాగి అవతలకి తోశాడు అతన్ని. "జాగ్రత్త. ఏదయినా గొడవ చేశావా, నీమీద కేస్‌పెట్టి పోలీసులచేతుల్లో ఇరికించేస్తాను" అని చేతులు దులుపుకుని వెళ్ళిపోయాడు.

ఆవేళ ఉక్రోషంగా నన్నూ, శామ్యూల్‌నీ కలిపి నానామాటలు తిట్టి వెళ్ళిపోయిన బాబూరావుని మళ్ళీ నేను చూడలేదు.

ఎన్నాళ్ళకో రామయ బాబాయి చెబితే తెలిసింది అతన్ని గురించి. "ఎవరితోనో గొడవపడి కత్తితో పొడిచేశాడట. వాడికి ఉరిశిక్ష ఖాయం- తప్పించుకోలేడు" అని పిన్నితో చెబుతోంటే విన్నాను.

"ఇంతవరకూ వుండీ లేని మొగుడిప్పుడు పూర్తిగా లేకుండా పోయినట్లే. నా బ్రతుకెందుకిలా అయింది? నా బిడ్డనెలా పెంచి పెద్ద చేయాలి" అని ఆలోచనలో పడిపోయాను. నడుం విరిగిన దానిలా కూలబడిపోయాను.

* * *

ఆ పరిస్థితిలో నేను శామ్యూల్ చేయూత వల్ల నేమామూలు మనిషినికాగలిగాను. అతనికి బహుమతి సంపాదించి పెట్టిన ఫొటో చూసి మెచ్చిన ఒకఅడ్వర్‌టయిజ్‌మెంటు కంపెనీవారు అతనికి ఉద్యోగం ఇచ్చారుట.

ఉద్యోగం వచ్చిన విషయం చెబుతూ అడిగాడు అతను.

"నన్ను పెళ్ళి చేసుకోవటానికి నీకేమయినా అభ్యంతరమా?" అని.

అనుకోని ప్రశ్నకి ఆశ్చర్యపడి, వెంటనే మాట్లాడలేకపోయాను. మౌనంగా ఓ మూల కూచుని విరిగిన గుర్రం బొమ్మతో ఆడుతున్న పాప వయిపు చూశాను.

"నిన్ను పెళ్ళి చేసుకోవటం అంటే, పూర్ణని నా కూతురిగా స్వీకరించడమేనని వేరుగా చెప్పనక్కరలేదుగా" అన్నాడతను చిరునవ్వుతో.

మళ్ళీ తనే అన్నాడు.

"ఇందులో నా స్వార్థమూ లేకపోలేదు. నీ ఫొటో వల్లనే ఉద్యోగం సంపాదించాను. ఇంకా కొన్ని ఫొటోలకి నిన్ను మోడల్‌గా ఉపయోగించగల అవకాశం కావాలి నాకు" అతనలా అనటంలో నాకు అసహజత్వమేమీ కనిపించలేదు.

## బాబూరావు :

నా అంతటి పాపి, నికృష్టుడు లోకంలో మరెవరూ వుండరేమో. నా లాంటి దరిద్రుని చేతపడి నలిగిపోవటం రాజమ్మ దురదృష్టం. మల్లెపూవులా వున్నావని మంచి మాటలతో మురిపించి వెంటతెచ్చి ఆమెని పడరాని పాట్లకి గురి చేశాను. పాపానికి ప్రాయశ్చిత్తాన్ని ఈ జన్మలోనే అనుభవించాను. పదిహేనేళ్ళు జైల్లో గడిపిన తర్వాతగానీ నాలో పశ్చాత్తాపం కలగలేదు.

సినిమాలో వేషాలకోసం వచ్చిందని మోజుగా సావిత్రి వెంట బడ్డాను. అది చూపే డబ్బుకి కక్కుర్తిపడి కుక్కలా తిరిగాను. కానీ అది వేషం వేసేది సినిమాల్లో కాదనీ, రోజూ ఒకడికి వొళ్ళమ్ముకుని సంపాదిస్తోందని నాకు ఆలస్యంగా తెలిసింది.

తాగిన మత్తులో ఒకసారి కోపం ఆపుకోలేక, దానికోసం వచ్చిన ఒక మనిషితో తగాదా పెట్టుకున్నాను. వాడు ముందు జాగ్రత్తగా జేబులో వుంచుకున్న కత్తితోనే వాణ్ణి పొడిచేశాను. ఆరునెలలు కేసు నడిచింది. చివరకు జైల్లో పడ్డాను.

రాజేశ్వరి, పూర్ణ ఎలా వున్నారో ఏమయినారో అని ఎంతో దిగులుపడ్డాను. తన బుద్ధి నాకుతెలుసు సావిత్రిలాంటి బ్రతుకే కోరుకుంటే, తన అందానికి వేలు, లక్షలు

సంపాదించగలదు. వారిద్దరూ ఎక్కడయినా సుఖంగావుంటే అంతేచాలు దేవుడా. ఎంతో ప్రార్థించాను.

జైలు నించి బయటికి రాగానే, నేను ముందు మేమున్న గదికి వెళ్ళాను. అక్కడేమయినా వివరాలు తెలియవచ్చని ఆశతో. వీధి గడపలోనే కూర్చుని బీడీ కాలుస్తున్నాడు రామయ్య. ఇప్పటికి రిటయిరయి చాలారోజులయ్యుంటుంది అనుకున్నాను.

ఏదో పరధ్యానంగా వున్నాడు మనిషి. నేను దగ్గరగా వెళ్ళి. "బాగున్నావా రామయ్యా ?" అన్నాను. అతనొకమారు నావయిపు ఎగా దిగా చూసి. "ఎవరూ ?" అన్నాడు. చూపుకూడా తగ్గినట్లుంది.

"నేను బాబూరావుని. పదిహేనేళ్ళ క్రితం ఇక్కడే వున్నవాణ్ని" అని గుర్తుచేశాను. మెల్లిగా గురుచేసుకున్నవాడిలా, "ఛీ ! నీ ముఖంచూస్తేనే పాపం వస్తుంది. మళ్ళి ఎందుకొచ్చావ్" అని వీధిలో తుపుక్కుని ఊశాడు.

"రాజమ్మ ఎక్కడుందో మీకేమయినా తెలుసునేమోనని."

"హుం. ఉందా, చచ్చిందా అని తెలుసుకోవాలనా. లేక హాయిగా కాపురం చేసుకుంటున్నా దాన్ని బజారు కీడ్వాలనా ?" అన్నాడు.

"అదేం లేదు. నేనిప్పుడు మునుపటి బాబూరావుని కాదు. ఎక్కడుందో తెలిస్తే బిడ్డనీ, తల్లినీ ఒకసారి కళ్ళతో చూసేసి నా దారిన పోతాను."

* * *

రామయ్య చెప్పిన అడ్రసు ప్రకారం ఎదురుగా కనిపిసున్న నీలిరంగు మేడలోనే వుండాలి రాజమ్మ. బయట గేటుకి తెల్లని బోర్డు మీద నలుపు అక్షరాలు కనిపించాయి. ఒకో అక్షరమే గుణించి చదువుకున్నాను. ఎఫ్. ఎస్. శామ్యూయల్, అర్ట్ డైరెక్టర్, సిట్రోయెన్ పబ్లిసిటీ కం. అని వుంది. అంతటికీ అర్థం నాకు తెలియదు. కానీ ఇల్లు, ప్రహరీ అవతల బారులుగా వున్న పూలమొక్కలు చూసి పెద్ద ఉద్యోగమే లాగుంది అనుకున్నాను లోపల అడుగు పెడుతూ.

తలుపు దగ్గరున్న బెల్ నొక్కాను. ఎవరో పని మనిషి కాబోలు తలుపు తీసింది. వింతగా నావయిపు చూసి "ఎవరూ" అంది. నా గెడ్డమూ, మాసిన బట్టలూ చూసి ఏ అడుక్కునేవాడో అనుకున్నా ఆశ్చర్యం లేదు.

"అయ్యగారున్నారా ?" అన్నాను. లోపల్లోపల నాకు భయం- ఒకవేళ శామ్యూల్ గనక ఇంట్లో వుంటే నన్ను తన్ని తరిమేస్తాడేమోనని.

అందుకనే "లేరు. ఆఫీసుకి వెళ్ళారు" అన్న జవాబు విని తేలిగ్గా ఊపిరి పీల్చుకొన్నాను.

"ఒకసారి అమ్మగార్ని పిలుస్తావా?" అన్నాను.

"ఎవరొచ్చారు నా కోసం ?" అంటూ బయటి కొచ్చింది రాజమ్మ.

మనిషి పచ్చగా, బొద్దుగా అయింది. నాతో కాపురం చేసే రోజుల్లో వడిలిన తోటకూర కాడలా వుండేది. చెవుల్లో, చేతుల్లో, మెడలో బంగారం మెరుస్తోంది. తలలో అక్కడక్కడ ఒకటి రెండు తెల్ల వెంట్రుకలు కనిపిస్తున్నాయి.

నేనామెని పరిశీలించటం అయేలోపునే. తను నన్ను గుర్తుపట్టింది.

"మీరా ?" అంది. "ఎందుకొచ్చావు?" అంటుందేమో అనుకున్నాను. కానీ అలాంటిదేం జరగలేదు. ఏం మాట్లాడాలో అందని వాడిలా "శామ్యూల్ లేడా ?" అన్నాను.

"సాయంత్రం వస్తారు" అంది.

"పూర్ణని చూసిపోదామని వచ్చాను" అన్నాను తల వంచుకొని.

"అలా కూర్చోండి" అనేసి లోపలికి పోయింది రాజమ్మ.

తనతో మాట్లాడాలనీ, బిడ్డనిగూర్చి ఏమయినా అడగాలనీ ఉంది నాకు. ఏం లాభం? నాకేం హక్కున్నదీ ఇంట్లో అనుకుని నోరుమూసుకుని దిక్కులు చూస్తూ కూచున్నాను.

మధ్యాహ్నం "భోజనంవడ్డించారు" అని పనిమనిషి లోపలికి పిలిచింది. చేతులు, కాళ్ళు కడుక్కొని పెద్ద టేబిలుముందు ఒక్కణ్నే కూచున్నాను. ఒకసారి ఇటు తొంగిచూసి వెళ్ళిపోయింది రాజమ్మ.

"నన్ను క్షమించలేవా ?" అన్నాను అవకాశాన్ని వదలకుండా.

"దేవుడిదయవల్ల మాకేమీకాలేదు. మీరు క్షమాపణ అడగటం ఎందుకు ?"

ఆ మాటల్లో కొద్దిగా నిరసనే గానీ. కోపం మాత్రం రాలేదు.

"పాప ఏం చదువుతోంది?"

"ఈ ఏడే కాలేజీలో చేరింది"

"సినిమాల్లో కూడా నటిస్తోందని రామయ్య చెప్పాడు"

"అవును. దానికి యాక్టరు కావాలనిచాలా ఇష్టం వుంది. అందుకు తగ్గట్టు అందంగా, ఒడ్డూ పొడుగ్గాతయారవుతూంది. మూడు సినిమాల్లో చిన్న పాత్రలు వేసింది"

సాయంత్రం నాలుగ్గంటలకి పదేళ్ళ అబ్బాయి ఒకడు వచ్చాడు.

వచ్చీరాగానే వరండాలో కన్పించిన నన్ను చూసి, గబగబా లోపలికిపోయాడు.

"మమ్మీ ! అతనెవరు ?" అనటం విన్పించింది.

"మన చుట్టాలాయన. డాడీ కోసం వచ్చారు" శామ్యూల్ కొడుకు కాబోలు అనుకున్నాను.

కనుచీకటి పడేముందు. నీలిరంగు కారొచ్చి ఆగింది. అందులోంచి శామ్యూల్ దిగాడు. నేను బెదురుగా లేచి నిలుచుని, చేతిలో వున్న బీడీ ముక్కని అవతల పారేశాను.

బూట్లు టకటక మనిపిస్తూ వచ్చిన అతను కొంత సేపు అలాగే నిలుచుండిపోయాడు. నేను అతని ముఖంలోకి చూడలేకపోయినా, నన్ను నఖశిఖ పర్యంతం పరీక్షిస్తున్నాడని తెలుసు. మెల్లిగా ధైర్యం చేసుకుని నమస్కారం చేశాను.

"ఓ బాబూరావు కదూ ? బాగున్నావా నిలబడ్డావేం అలా కూర్చో" అనేసి లోపలికి వెళ్ళాడు. స్తబ్ధుగా కూర్చుండిపోయాను. మళ్ళీ భోజనానికి పిలుపొచ్చింది. "పూర్ణ రాలేదేం యింటికి" అని అనుమానం వచ్చింది.

మెల్లగా ఆ మాట పనిమనిషినే అడిగాను "అమ్మాయిగారు షూటింగుకి పోయారు. రాత్రి ఆలస్యంగా వస్తారు" అన్నది. వుసూరు మన్పించింది.

నేను భోంచేశాక యింట్లో మిగతా వారిది అయినట్లుంది.

వరండా ఆనుకునేవున్న హాల్లో నన్ను పడుకోమన్నారు. చుట్టూ గోడలకున్న ఫొటోలని చూస్తూ కొంత సేపు గడిపాను. పిల్లలిద్దరూ, వాళ్ళిద్దరూ కలిసి తీసుకున్న ఫొటో ఒకటుంది. మిగిలినవన్నీ అమ్మాయి డాన్సు చేస్తున్నవి. వేర్వేరు



రకాల డ్రస్సుల్లో యాక్షను చేస్తున్నవీ వున్నాయి.

నిద్రవస్తూవుండగా, మరో గదిలోంచి సన్నగా మాటలు విన్పించాయి.

"అతనెప్పుడొచ్చాడు?" శామ్యూల్ అడుగుతున్నాడు.

"ఉదయం వచ్చాడు. పాపను చూడాలట."

"ఉహూ. చూసి వెళతాడులే. ఓ నాలుగు రోజులున్నా నువ్వేం అనకు. బాగా నీరసించి పోయినట్లున్నాడు. విశ్రాంతిగా ఉండి, తనకిష్టమయినప్పుడు వెళ్ళనీ."

నా కళ్ళలో ఎందుకు నీళ్ళు తిరిగాయో నాకే తెలీదు.

రాత్రి పూర్ణ ఎప్పుడొచ్చిందీ తెలీదు. నేను నిద్రపోయాను.

తెల్లవారి ఎదురుపడింది నాకు. ఇప్పుడు పని హేనేళ్ళుంటాయేమో దానికి. మెడ నించి కొంచెం కిందికి రెండు జడలు. బెల్‌బాటమ్ పాంటు. షర్టూ వేసుకుని వుంది.

ఎందుకో నేనున్న హాల్లోకి వచ్చి. నన్ను చూసి పరిగెత్తిపోయింది.

వాళ్ళమ్మని అడగటం వినిపిస్తోంది "హాల్లో ఉన్నాయన ఎవరమ్మా?" అని.

"మన బంధువులాయనలే. మనల్నిచూసి పోవాలని వచ్చారు."

"మరి ఆయనేమిటి. ఆ మాసినబట్టలూ, గెడ్డమూ ...."

"చూడమ్మాయ్. అందరూ మీ డాడీ అంత అదృష్టవంతులే ఉండరు. అంతంత పెద్ద ఉద్యోగాలూ చేయరు. మన బంధువు అయినంత మాత్రాన మనలాగే ఉండాలనేం లేదు." అంతటితో సంతృప్తిపడినట్లే వుంది. మళ్ళీ ఇంకేం అనలేదు.

వెళ్ళేలోపల ఒక్కసారయినా పూర్ణతో 'నాన్నా' అని పిలిపించుకోవాలనీ, "పాపా! మీ నాన్ననేనను" అని చెప్పాలనీ ఆశగా వుంది.

ముందుగా గదిలో ఫొటోలు చూసి కొంత ఊహించి వుండకపోతే, మనిషిని చూడగానే గుర్తించటం కష్టమయేది. ఎప్పుడో చిన్నప్పుడు రెండేళ్ళ పాపగా చూసిందే కదా. అప్పట్లో దాన్నెనాడూ తండ్రిగా దగ్గర చేర్చి. ముద్దు చేసింది లేదు. తల్లీ కూతుళ్ళకి తిండికీ. బట్టకీ తగినంత డబ్బు ఏనాడూ ఇచ్చింది లేదు. నల్లగా. సన్నగా రెండు పిచ్చి జడలతో. ఎప్పుడూ ఏడుస్తూనో. లేదా ఓమూల పడి నిద్రపోతూనో వుండేది. మరిప్పుడో బొమ్మలా మెరిసిపోతోంది. దాన్నిప్పుడు నా కూతురంటే నమ్మేదెవరు?

అవును. అప్పుడదిబాబూరావు కూతురు. ఇప్పుడు శామ్యూల్ ముద్దుల బిడ్డ. ఇద్దరికీ ఎక్కడి నుంచి సామ్యం కుదుర్తుంది. ఎప్పుడో ఇనుముగా మారిన నా గుండె ఒక్కొక్క నమ్మెటదెబ్బతో మెత్తబడింది. అదిప్పుడు కన్నబిడ్డని దగ్గర చేర్చుకోవాలనే ఆశతో కరిగి ప్రవహిస్తోంది. అది నా కొక్కడికే తెలుసు.

స్నానంచేశాను. శామ్యూల్ బట్టలు. ఓ లుంగీ, షర్టు నా కోసం వుంచారు. సంకోచం లేకుండా కట్టుకున్నాను. మంచి హృదయానికి మారుపేరుగా నిలిచిన అతని బట్టలు వేసుకోవటం, నాలాంటి వానికి సన్మానంతో సమానమే

టిఫిన్ పెడితే తినేసి. వచ్చి కూచున్నాను బీడీ కాలుస్తూ. అప్పుడప్పుడూ తలుపువయిపు చూస్తున్నాను. పూర్ణ కాలేజీకో. బయటికో వెళుతూ కనిపిస్తుందేమోనని. కొద్ది సేపటికి హాల్లోకి వచ్చింది. పచ్చని పట్టులంగామీద. ఎరుపు ఓణీ వేసుకొని ఒకే జడలో కనకాంబరాలు, ముఖాన ఎర్రని బొట్టుతో లక్ష్మీదేవిలా కనిపించింది. చేతిలో పుస్తకా లున్నాయి. అలమరాలో ఏదో వెతికి తీసుకుని లోపలికి వెళ్ళింది.

వెనువెంటనే. బాణాల్లాంటి మాటలు వినవలసొచ్చింది.

"ఏమిటమ్మా నువ్వు? ఏ దారినపోయేవాడోవచ్చి. మీ బంధువునని చెప్పితే, ఇంట్లో వుంచుకొని మర్యాదలు చేయటమేనా? ఆ ముసిలాడికి బొత్తిగా మర్యాద తెలిసినట్లు లేదు. నేనటు వెడితేసరి. అడవి మనిషిలా మిర్రిచూస్తాడే? ఛీ. ఆ గెడ్డమూ అదీ ఎంత వికారంగా వున్నాడో. పైగా హాల్లో సోఫా, కార్పెట్ అన్నీ పాడు చేశాడు. ఎక్కడ చూసినా కళ్ళిమరకలు. బీడీ ముక్కలతో కాలిన మచ్చలూను. ఛీఛీ .... అబ్బా ...."

గటిగా చెంపపెట్టుపెట్టిన శబ్దం వినిపించింది. "నోటికి హద్దు ఉండక్కర్లేదూ? పెద్దా చిన్నా అని లేకుండా వాగుతావా? రాస్కెల్ .... అతనెవరో తెలుసా? మీ నాన్న .... నీకు జన్మనిచ్చిన తండ్రి" గబగబా అనేసింది రాజమ్మ. వెంటనే ఇద్దరి ఏడుపులూ వినవచ్చాయి.

కుర్చీకిఅతుక్కుపోయాన్నేను. కాళ్ళూ చేతులూ స్తంభించిపోయాయి.

"అమ్మా .... ఎందుకమ్మా అలా చెబుతావ్? .... నన్నేడిపించాలనికదూ? ఆయన ఎంతసహ్యంగావున్నాడో ... నాకునాన్నెందుకవుతాడు?.. నా కొద్దమ్మా ఈ నాన్న— నువ్వుచెప్పింది అబద్ధం అను" వెక్కిళ్ళ మధ్య అంటోంది పూర్ణ.

నా కళ్ళు చూడటం, నా చెవులు వినటం మానేశాయి. అలాగే అచేతనంగా ఎంత సేపున్నానో నాకే తెలియదు. కొంచెం స్థిమితపడింతర్వాత ఏం చెయ్యాల్సిందీ నిర్ణయించుకున్నాను. వెంటనే లేచిఇంట్లోకి చూశాను. అటుగా వస్తున్న పని మనిషిని పిలిచి చెప్పాను "ఇదిగో చూడమ్మాయ్ నేను వూరు వెళుతున్నానని అమ్మగారితో చెప్పు" అనేసి బయటికి నడిచాను.


## కావలెను

ఆంధ్ర రాష్ట్రములో ప్రారంభింపబడుచున్న బ్రాంచీలలోని యీ దిగువ కాళీల కొరకు స్త్రీ. పురుషుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

| కాళీ పేరు | అర్హత | జీతం స్కేలు |
|---|---|---|
| | | రు. |
| 1. అసిస్టెంట్ మేనేజరు | ఏదైన డిగ్రీ | 400-00 |
| 2. క్లర్కు | పి.యు.సి. లేదా హెచ్.ఎస్.సి.పాస్ లేదా ఫెయిల్ | 300-00 |
| 3. అటెండరు | ఎస్. ఎస్. ఎల్. సి. పాస్ లేదా ఫెయిల్ | 250-00 |
| 4. టైపిస్టు | లోయర్ & హయ్యర్ | 250-00 |
| 5. హాస్టల్ వార్డెన్ | 8వ తరగతి స్టాండర్డ్ పాస్ | 200-00 |

భోజన వసతి ఉచితము. పూర్తి వివరములు దరఖాస్తు కొరకు 0-35 పైసల స్వంత చిరునామాగల కవరు పంపండి. ఒక వారం రోజులలోగా దరఖాస్తుచేయవలెను.

**Director I T.I. Madathakulam 642113 Coimbatore.**